క్లుప్తంగా

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామంలో మంగళవారం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, హనుమాన్ మాలధారులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లమ్మ సిద్ధోగం



మొక్కులు చెల్లించుకుంటున్న నాయకులు

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలో గౌడ కులస్తుల రేణుకా ఎల్లమ్మ దేవి సిద్ధోగాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు నాగుల శంకరయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు వికృర్తి మధు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

బోయినపల్లి: మండలంలోని ఉపాధిహామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని కోరుతూ బీజేపీ మండల నాయకులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో గంగాతిలక్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని 23 గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలు సరైన పనులు, పెంచిన కూలీలు రాక ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి, ప్రభు,ఎడపల్లి పరశురాం, అమిరిశెట్టి గంగయ్య తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



ప్రారంభిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తంగళ్లపల్లి: బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థుల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లో భాగంగా జిల్లెల్లలో మంగళవారం మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన 150 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంకుడుగుంతలను శుభ్రం చేసిన విద్యార్థులు నీటి ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.అరుణ్‌బాబు, భవ్యశ్రీ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



చందుర్తి: మండలంలోని సనుగుల అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయురాళ్లు సునీత, హరిప్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు అయేషాన స్రీన్, పరిమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా శేఖర్



శేఖర్

చందుర్తి : మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా లోలపు శేఖర్‌ను సంఘం సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తోట శంకర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల రాంప్రసాద్, కోశాధికారిగా మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా వీరి సంఘంసభ్యులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ముస్తాబాద్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యం చేరాలని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. మోహినికుంట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ సంవత్సరం గురుకుల సీట్లు సాధించిన 17మంది విద్యార్థులను అభినందించారు. మాజీ సర్పంచ్ వనజ, హెచ్ఎం బాపురెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోయినపల్లి: కొత్తపేటలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న స్వాములు



ముస్తాబాద్ : హనుమాన్ ఆలయంలో దీక్షాపరుల హోమం

ఘనంగా హనుమాన్ జయంతి

సిరిసిల్ల టౌన్/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/గంభీరావుపేట/వేములవాడ రూరల్/బోయినపల్లి: హనుమాన్ చిన్న జయంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లో ఉదయం భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ నామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగాయి. పలుచోట్ల శోభాయాత్రలో దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలో హనుమాన్ మాలధారులు బైక్ ర్యాలీ తీశారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో శోభాయాత్ర



వేములవాడ రూరల్ : హనుమాన్ దీక్షాపరుల బైక్ ర్యాలీ



గంభీరావుపేట: శోభాయాత్రలో పాల్గొన్న హనుమాన్ దీక్షాపరులు



సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో హోమంలో పాల్గొన్న భక్తులు



ముస్తాబాద్ హనుమాన్ ఆలయం వద్ద భక్తులు

నాటుతున్నారు.. నరికేస్తున్నారు!



సిరిసిల్ల: విద్యానగర్‌లో సిబ్బంది నరికివేసిన చెట్ల కొమ్మలు

- మున్సిపల్, సెస్ సిబ్బంది మధ్య సమన్వయ లోపం..
- విద్యుత్ తీగల కింద హరితహారం మొక్కలు
- ఏపుగా పెరగగానే కొమ్మల నరికివేత
- ఏటా ప్రజాధనం వృథా

సిరిసిల్ల: ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం.. కళ్లముందే కనిపిస్తున్నా.. పట్టించుకునేవారే లేరు. ఏటా జూన్, జూలై నెలల్లో హరితహారం కింద కలెక్టర్ పర్యవేక్షణలో ప్రభుత్వ శాఖలవారీగా లక్ష్యాన్ని నిర్దేశించుకొని మొక్కలు నాటుతారు. నర్సరీల్లో లక్షలు వెచ్చించి పెంచిన మొక్కలను మున్సిపల్ అధికారులు అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటుతారు. మొక్కలు నాటే సమయంలో అక్కడ విద్యుత్ తీగలున్నాయా.. భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురవుతాయా..? అని చూడకుండా నాటి చేతులు దులుపుకుంటున్నారు. ట్యాంకర్లతో నీరందించి సంరక్షిస్తారు. ఎవరైనా నరికితే జరిమానాలు కూడా విధిస్తారు. కానీ ఇప్పుడు సెస్ అధికారులు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకుతున్నాయని నరికేస్తున్నారు. సిరిసిల్ల విద్యానగర్‌లో ప్రధాన రహదారి పక్కనే ఇలా చెట్ల కొమ్మలు నరికేశారు. మున్సిపల్ అధికారులు కొమ్మలు తొలగించి రోడ్డు పక్కనే వేస్తూ కాల్చేస్తున్నారు. ప్రణాళిక లేని ప్రభుత్వ శాఖల నిర్వాకంతో ఏటా ప్రజాధనం వృథా అవుతోంది.

వీర్నపల్లిలో..

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ లైన్‌కింద ఉన్న చెట్ల కొమ్మలను సెస్ అధికారులు తొలగించారు. హరితహారంలో భాగంగా సబ్‌స్టేషన్ పరిధిలో ఐదేళ్ల క్రితం ఉపాధిహామీలో భాగంగా మొక్కలు నాటారు. అవి ఏపుగా పెరిగి విద్యుత్ తీగలను తాకుతున్నాయి. తరుచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని చెట్ల కొమ్మలను విద్యుత్ అధికారులు తొలగిస్తున్నారు. అధికారులు ముందుచూపు లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి నెలకొందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



వీర్నపల్లిలో..

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



ఆది శ్రీనివాస్‌కు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వేములవాడరూరల్: మండలంలోని ఎదురుగట్లలో అతి పురాతన ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు స్వామివారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంపెట గంగరాజు, నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సంగ స్వామి, సోయినేని కరుణాకర్, వకుళాభరణం శ్రీనివాస్, పొన్నం మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గంభీరావుపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ అన్నారు. మండలంలోని దేశాయిపేట అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఆరోగ్య వైద్యశిబిరం నిర్వహించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు పద్మజ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శంకరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను నిలదీయండి



మాట్లాడుతున్న మృత్యుంజయం

ఎల్లారెడ్డిపేట: ధనదాహంతో రాష్ట్రంలో నీటిపారుదల వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం విమర్శించారు. ఎల్లారెడ్డిపేటలో పార్టీ ఆఫీస్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, నీళ్లు, నిధులు దోపిడీ చేశారన్నారు. ఓట్లు అడిగేందుకు వచ్చే బీఆర్ఎస్ నాయకులను తొమ్మిదో ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయాలేదో నిలదీయాలని కోరారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తిశర్మ, నాయకులు బండారి బాల్‌రెడ్డి, రఫీక్, ఉప్పుల రవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి



వినతిపత్రం ఇస్తున్న కమిటీ సభ్యులు

గంభీరావుపేట: మండలకేంద్రంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సేవాకమిటీ సభ్యుడు ఎంపీడీవో రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. గాంధీచౌక్ ఏరియాలో మార్కెట్‌ను పక్కన ఖాళీ స్థలానికి మార్చాలని, మినీ ట్యాంక్ ఏర్పాటు చేసి నీటి సదుపాయం కల్పించాలన్నారు. మూత్రశాలలకు ర్యాంప్ ఏర్పాటు చేయాలని, రోడ్డుపై వ్యాపార దుకాణదారులు బోర్డులు, సామగ్రి ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు రాగిశెట్టి నారాయణ, ఇబాదుల్లా ఖాన్, సిరిపురం రవి, శ్రీగాధ గణేష్, ఉపేంద్ర, కోట లింగం విజ్ఞప్తి చేశారు.

సౌండ్ సిస్టం వితరణ

సిరిసిల్లటౌన్: గతంలో కుసుమ రామయ్య పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసిన పరబ్రహ్మమూర్తి స్మారకార్థం అతని కుమారుడు ఎన్వీ. కృష్ణ సౌండ్ సిస్టమ్‌ను వితరణగా అందించారు. జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి వెంకటేశ్వర్‌రావు సమక్షంలో రూ. 30వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను అందించారు. హెచ్ఎం లకావత్ మోతీలాల్, మల్లారం పురుషోత్తం, పాతూరి మహేందర్‌రెడ్డి, పాకాల శంకర్ గౌడ్, కుమ్మరి మల్లేశం, దేవత ప్రభాకర్, దొంతుల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రఫీక్

వేములవాడ: వేములవాడ ప్రెస్‌క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షుడిగా మహ్మద్ రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొలిపాక నర్సయ్య ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా మంగళవారం తెలిపారు. మిగతా కార్యవర్గాన్ని ఈనెల 28న ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రఫీక్, నర్సయ్యను ఘనంగా సన్మానించారు.

వ్యక్తికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: బొలెరో వాహనం నుంచి గోల్డ్‌లాకర్‌ను దించే క్రమంలో మీదపడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండలకేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ (ఐఓబీ) బ్యాంక్ వద్దకు హైదరాబాద్ నుంచి బొలెరో వాహనంలో తీసుకొచ్చిన గోల్డ్ లాకర్‌ను దించుతున్నారు. ఈ క్రమంలో యూపీకి చెందిన పరమేశ్ (45) అనే కూలీపై పడగా కుడికాలు విరిగింది. జేసీబీ సాయంతో పరమేశ్‌పై నుంచి లాకర్‌ను తొలగించారు. చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు



ఆలయంలో మంత్రి పొన్నం, ఆది, తదితరులు

సిరిసిల్లటౌన్: రేణుకా ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పెద్దూరు రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించారు. కాంగ్రెస్ నేతలతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వారితో పాటు పీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు సూర దేవరాజు, వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ, గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్, గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



కోనరావుపేట: విద్యార్థినిని సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

చందుర్తి: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జెడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని జోగాపూర్ ప్రాథమిక పాఠశాల నుంచి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. చందుర్తి పాఠశాలలో గురుకుల సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీ నారాయణ, మండలకేంద్రంలోని నవత విద్యాలయానికి చెందిన పదిమంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించగా పాఠశాల కరస్పాండెంట్ నాగరాజులు విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో జోగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయయులు ఎడ్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థి దువ్వాల ప్రసన్న గురుకుల సీటు సాధించగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుమాల రమనాద్‌రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించి, డిక్షన రీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రమనాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందన్నారు.ఉపాధ్యాయులు శ్రీనివాస్, సమీనా బేగం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజు గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో ఉదయం గణపతి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతాలతో అష్టాభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భజనలు చేశారు. రాత్రి పదునెట్టాంబడి పడిపూజ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, బాలాజీ, గూడెపు దేవేందర్, నరేశ్, ప్రసాద్, దేవేందర్, సంజీవ్, పిట్ల రాంగోపాల్, ఎల్లం, నందు, వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా మేడిపల్లి దేవానందం



ఉత్తర్వులు అందుకుంటున్న దేవానందం

ఎల్లారెడ్డిపేట: రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మేడిపల్లి దేవానందంను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నియామకపత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

మండల సమావేశం వాయిదా

ఎల్లారెడ్డిపేట: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం కోరంలేక వాయిదా పడినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత మళ్లీ సమావేశం జరిగే తేదీని ప్రకటిస్తామని ఎంపీపీ పిల్లి రేణుక తెలిపారు

డీజే సీజ్..

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు డీజే సౌండ్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. పెళ్లి బరాత్‌లో సోమవారం అర్ధరాత్రి వరకు డీజే నడిపించి ఇబ్బంది కలిగిస్తున్నారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, డీజేను స్వాధీనం చేసుకున్నామన్నారు.

'పార్టీలో చేరినవారికి సమాచారం ఇవ్వడం లేదు'

ఎల్లారెడ్డిపేట: కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సమాచారం అందించడంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి విఫలమయ్యారని సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తిశర్మ ఆరోపించారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్ కుమారుడి రిసెప్షన్ సందర్భంగా మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ముందే లక్ష్మారెడ్డి, కృష్ణమూర్తి ఇద్దరు వాగ్వాదానికి దిగారు. మంత్రి, ఇతర ముఖ్య నాయకులు వస్తున్న సమాచారం మండల అధ్యక్షులు ఇవ్వడం లేదన్నారు. ఇరువురి మధ్య మాటమాట పెరగగా మంత్రి జోక్యం చేసుకొని ఇద్దరిని సముదాయించారు.

వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

చందుర్తి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆయన సతీమణి మాధవి మంగళవారం గడపగడపకూ ప్రచారం చేపట్టారు. వినోద్‌కుమార్ జన్మదిన సందర్భంగా మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం కారుగుర్తుకు ఓటు వేసి, వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ లావణ్య, మాజీ ఎంపీపీ పెంటయ్య, కేడీసీసీ డైరెక్టర్ కిసన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, చందుర్తి సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపెల్లి వినోద్ కుమార్ సతీమణి మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు

తంగళ్లపల్లి: మండలంలోని కస్బేకట్కూర్‌లో పురాతన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని మంగళవారం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆయనతోపాటు పలువురు హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

ధాన్యం కుప్పలు చిందరవందర

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్‌హౌస్ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని సోమవారం అర్ధరాత్రి అడవి పందులు చిందరవందర చేశాయి. బోడ వెంకటేశ్ అనే రైతుకు చెందిన ధాన్యాన్ని చిందరవందర చేశాయి. రాత్రి సమయంలో కాపలదారులను ఉంచాలని కోరుతున్నారు.

కనుల పండువగా రథోత్సవం

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్‌లో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. పురవీధుల్లో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళల కోలాటాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జెడ్పీటీసీ నర్సయ్య, ఎంపీటీసీ లలిత, మాజీ సర్పంచులు కల్యాణి, మణెమ్మ, ఆలయ కమిటీ బాధ్యులు సతీష్‌చందర్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, వేణు, భాను, విశ్వనాథ్, బద్దెపూరి శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కళాకారుడికి సన్మానం

తంగళ్లపల్లి: భద్రాద్రి సీతారాముల కల్యాణోత్సవానికి సీతమ్మ వారికి చీర నేసిన సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను తంగళ్లపల్లి రామాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. రామాలయ కమిటీ సభ్యులు ప్రవీణ్ జే టోని, మహేశ్, భూపతి, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.